# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ చిన్నం శివకోటేశ్వరరావుకు తమ యూనివర్సటీ సీఎస్ఈ విభాగంలో సోమవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ '' మల్టీమోడల్ అటెన్షన్ కాస్కేడ్ యూనెట్ ఆర్కిటెక్చర్ ఫర్ 3డీ బ్రెయిన్ ట్యూమర్ సెగ్మెంటేషన్'' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ డీన్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం 2 ఎస్‌సీఐ, 2 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ చిన్నం శివకోటేశ్వరరావును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్, ఐఐటీ అలహాబాద్ మాజీ డైరక్టర్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

**ఫోటోరైటప్ :**

అసిస్టెంట్ ప్రొఫెసర్ చిన్నం శివకోటేశ్వరరావుకు పీహెచ్‌డీ పట్టాను అందజేస్తున్న విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, ఐఐటీ అలహాబాద్ మాజీ డైరక్టర్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు.